వారగా వస్తుంచే ఊపిరి అచ్చాదవల వీర.

రాత్రంతా మురిపించి, తెల్లారికి కళా విహీవ మయ్యే మా బ్రతుకుల్లాంటి కొప్పుల్లో మల్లెలు...

...వా అలంకారాలు...

ఓ రోజు మా అంగడికొచ్చిందో 'అభ్యుద యం'.

'మగాడి కాంక్షాగ్నితో ప్రజ్వరిల్లే ఈ దేహవా టికల్లో, ఆడదావి ఆవందావుభూతులు, వ్యక్తి త్వాలు పమూలాచ్ఛేదవకు గురౌతువ్న ఈ వధ్యశి లల్లో, ప్రభాత బాహోదయం లేదా?' అవి ఆవేశం గా ప్రశ్నించింది.

పమస్య పరిష్కారావికి తవ వంతు పాటుప డ్డావవి ఆదర్శాలు వల్లించింది. ఆ అభ్యుదయా న్ని అభినందించారు స్త్రీ పంక్షేమ మంత్రివర్యులు.

ఫలితంగా ఆ చీకటి గహ్వరం నుండి నాకు విముక్తి.

పచ్చనోట్ల కట్ట మా శాంతమ్మకు ఆవందా న్ని తెచ్చి పెడ్తే, నేవభవించబోయే 'స్వేచ్ఛ' నాకు పంతోషాన్ని కలిగించింది.

గత వాలుగు పంవత్సరాలలో నేను 'వెలుగు' మాపింది ఒక్కసారే. అదీ పదరు మంత్రిగారి పుణ్యావే. కదలవవి మొరాయిస్తువ్న ఓ ఫైల్ కదలిక కోపం. మంత్రిగారికి నైవేద్యంలా నేవా యవ గెస్ట్ హౌస్‌కు వచ్చినప్పుడొక్కసారి...మళ్ళీ అదే మంత్రిగారి ప్రోద్బలం, అండ, అభ్యుదయం తో వా మెడలో తాళి కట్టించి, వా జీవితావికి మళ్ళీ 'వెలుగు' మాపించాయి.

కావీ తాళికట్టిన వేళ్ళే, వా చేతికి కాగితాల్ని, పెన్ను అందిస్తూ, 'ఈ కంట్రాక్ట్ పైవ ఆఫీసర్ గారి పంతకం పాడిపించావంటే, మవ యోగం మారినట్టే...' అవి వన్నో గదిలోకి తోస్తుంటే..., 'పిలుకాదవి' ఎదురు తిరిగే శరీరంపైవ ఎర్ర వి సిగిరెట్ ముద్రలు వేస్తుంటే, కొన ఊపిరితో కొట్టుకులాడుతువ్న వా మనసు విర్జీవమైపోయింది.

★★★★★

రంగం మారింది... వా పాత్ర కాదు.

పంజరం మారింది... 'వేశ్య' అన్న ముద్ర మాత్రం కావేకాదు.

కొత్తసీసా... కావీ పాత సారావే...

(మినీకథ)

# దాసోహం

అగస్త్యపు గడహేమంత

ప్రముఖ సినీతార 'సుధశ్రీ' ఇంటి ముం దు ఆగింది బడా నిర్మాత 'పాపారాయుడి' కారు. తను కొత్తగా నిర్మించబోయే ఓ మసాలా చిత్రం లో ఆమెని హీరోయిన్‌గా బుక్ చెయ్యాలని వచ్చా డతను. కానీ... సుధశ్రీ ప్రతి నిర్మాతకీ ఏవేవో షరతులు పెడుతోందని విన్నాడు. ఆ విషయం స్వయంగా తెలుసుకుందామని కూడా వచ్చాడు. పాపారాయుడిని చూసి సాదరంగా లోపలికి ఆహ్వానించింది సుధశ్రీ తల్లి.

సుధశ్రీ పాపారాయుడికి మధ్య సంభాషణ మొదలయింది.

"మీరు నేను నిర్మించబోయే కొత్త చిత్రంలో నటించాలి. డేట్స్ కోసం వచ్చాను"

"తప్పకుండా ఇస్తాను... ఇంతకీ రెమ్యూనరేషన్ నెంత?" యథాలాపంగా అడిగింది సుధశ్రీ.

"పాతికవేలు..."

"ముందే చెప్తున్నాను. అర్ధనగ్న దృశ్యాల్లో నటించను. బాత్రూం, బెడ్‌రూం సన్నివేశాల్లో నటించను. ఒంటి నిండుగా ఉండే బట్టలే ధరిస్తా ను" నిర్మాత మాటలు పూర్తికాకుండానే మొద టి షరతు విధించింది. అంగీకారంగా తలూ, పాడు నిర్మాత.

"ఒక్క విషయం..." అర్ధోక్తిలో ఆగి ఆమె వైపు చూశాడు.

"ఏవిటన్నట్టు" చూసింది.

"మీరు మాట్లాడేటప్పుడు మీ కళ్ళు ఎంత అందంగా కదుల్తున్నాయో! మీ కళ్ళకివ్వచ్చు మరో ఐదు వేలు..."

"ముందే చెప్పడం మరిచాను... వర్షం సీన్స్ లాంటి వుంటే వేస్తాను. అదీ చీరలోనే సుమా!" మొదటి షరతుని కాస్త సడలించింది.

"మీ పెదవులెంత అందంగా ఉన్నాయో! ఆ పెదవులకివ్వచ్చు... పదివేలు"

"జాకెట్, లంగాలో నటించే సన్నివేశాలు న్నా ఫర్వాలేదు. స్లీవ్‌లెస్ జాకెట్లూ, ట్రాన్స్ పెరెంటెడ్ లంగాలూ తీసుకోను సుమా!"

"ఓహ్! మీ బుగ్గలు... ప్చ్... పదిహేనువేలు విలువ చేస్తాయి."

"లోనెక్ జాకెట్లూ, ఆఫ్‌స్కర్ట్‌లూ ఉన్నా ఫర్వాలేదు.

"బొడ్డు" మాత్రం కనిపించకూడదు.

"మీ ముక్కు... ఆ ముక్కుకివ్వచ్చు... ముప్పైవేలు... ఏమందం... ఏం చందం..."

"సర్లెండి... మీరు మరీ మొహమా... పెట్టేస్తున్నారు. బికినీలు ధరించడాని... ఒప్పుకుంటున్నాను"

"అసలు మీ నటనకివ్వచ్చు... లక్షన్నర"

"ఇక ఇవన్నీ ఎందుకులెండి. స్విమ్మిం... సూటయినా, లాగించేద్దాం."

"అసలు మీ నటనకి రేటు కట్టడాని... మేమెంత వాళ్ళం చెప్పండి? మీకెంత కావాలో అడగండి. మీకాళ్ళ ముందు పెడతాం!"

"నగ్నంగా నటించడానికయినా నేను రెడీ! అందుకు తగ్గ ప్రతిఫల... ఇప్పించండి వాలు..."

బేరం కుదిరింది. డబ్బు ముందు నీతి ని... మాలు బలాదూర్!

డబ్బుకి లోకం దాసోహం!

## ముకుల్, అమితాబ్ విడిపోయారా?



దర్శకుడు ముకుల్ ఎస్. ఆనంద్ తీసిన చిత్రాలన్నీ ఇంతవరకు అమితాబ్ బచ్చన్‌వే! అగ్నిపథ్ , హమ్, ఖుదాగవా చిత్రాలకు ముకులే దర్శకత్వం వహించా డు. ముకుల్ అమితాబ్ ఫ్యామిలీ ఫ్రెండ్ కూడా. అయితే ఈ మధ్యకాలంలో ముకు ల్ ఆనంద్ అనిల్ కపూర్‌తో ఈ మధ్య ఒక చిత్రాన్ని చేయడం ప్రారంభించాడు. తనకు ప్రత్యర్థులుగా భావించే కపూర్ సోదరులతో కలిసినకారణంగా ముకుల్ పై అమితాబ్‌కు కోపం వచ్చింది. దాంతో ఇద్దరూ విడిపోయారు.